

రోజంతా గాలించినా దొరకని ఆచూకీ

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం పరమ సముద్రం చెరువులో గల్లంతైన యువన్ శంకర్ కోసం శనివారం అంతా గాలించినా ఫలితం లేకుండా పోయింది. శుక్రవారం ముగ్గురు యువకులు పరమసముద్రం చెరువులో ఈత కొడుతూ యువన్ శంకర్ గల్లంతయ్యాడు. దీంతో ఫైర్ సిబ్బంది ప్రత్యేక బోట్లతో చెరువులో గాలింపు చేపట్టారు. అయితే శుక్రవారం చీకటి పడటంతో శనివారం ఉదయం నుండి మరోమారు చెరువులో గాలించినా యువకుడి జాడ కనబడలేదు. పరమ సముద్రం చెరువులో గుంతలు అధికంగా ఉండగా ముళ్లపొదల చాటున యువకుడి మృతదేహం చిక్కుకుని ఉండవచ్చని ఫైర్ సిబ్బంది భావిస్తు న్నారు. ఇప్పటికే పరమసముద్రం చెరువు నుండి మొరవపోతుండగా నీటి ప్రవాహం సైతం అధికంగా వుంది. ఈ నేపథ్యంలో రెండు రోజులు గా ఫైర్ సిబ్బంది యువకుడి ఆచూకీ కోసం చెరువులో గాలింపు చేపట్టినా యువకుడి జాడ దొరకలేదు.



పరమ సముద్రం చెరువులో రెండో రోజూ బోట్ల సాయంతో గాలిస్తున్న దృశ్యం

టారిఫ్‌ల పెంపు పెత్తనం వద్దు

- భారతదేశంపై అమెరికా చర్యలు మానుకోవాలి
- వామపక్షాల నిరసన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ ప్రకటించడాన్ని నిరసిస్తూ చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకం 50 శాతం పెంచుతూ అమెరికా దేశ అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ ఆదేశించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందని, అమెరికా భారతదేశంపై పెత్తనాన్ని సహించే పరిస్థితి లేదని వామపక్ష నాయకులు ఘాటుగా స్పందించారు. ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మంచి స్నేహితుడని చాలా గొప్పలు చెప్పుకుని తిరుగు తున్నాడని అదే ట్రంప్ భారతదేశ ప్రజలపై భారీ స్థాయిలో భారం మోపుతుంటే 50 శాతం సుంకా లు విధిస్తే ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. సుంకాల పెంపు వల్ల దేశంలో, రాష్ట్రంలో ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. దేశసముద్ర ఉత్పత్తుల్లో 40 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయని, ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అవుతుండగా ప్రస్తుత సంక్షోభంతో రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర ఆందోళనలో పడ్డారన్నారు. గార్మెంట్స్, టెక్స్‌టైల్స్ ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోందన్నారు. ఇందులో మహిళా శ్రామికులు అధికంగా వున్నా రన్నారు. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసు కోవాలని, రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతుడండం తగదన్నారు. అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమా నాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయన్నారు. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. భారత ప్రయోజ నాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా మోడీ సర్కారు మాట్లాడక పోవడం విడ్డూరంగా వుందన్నారు. టిడిపి కూటమి సైతం ఏమాత్రం స్పందించకపోవడం అన్యాయమన్నారు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కాంచీవరం సురేంద్రన్, సిపిఐ నాయకులు కె మణి, జిల్లా నాయకులు దాసరి చంద్ర, కె విజయ గౌరి, కె రమాదేవి, పి రఘు, హెచ్ బాలాజీ రావు, ఎ జమీలాభి, వి కోమల, కె లతా, యస్ దేవయాని పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష నేతలు



మామిడి తోటలను ధ్వంసం చేసిన ఏనుగులు

ఆగని గజదాడులు

- భయాందోళనలో రైతులు
- ఇదీ పులిచెర్ల పరిస్థితి

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలో గత కొన్ని మాసాలుగా ఏనుగుల దాడులు సాగుతూనే వున్నాయి. మండలంలో ఎప్పుడు ఏదో ఒకచోట జరుగుతున్నా ఈ ఏనుగుల దాడుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారు జామున పులిచెర్ల మండలం పాతపేట గ్రామంలో ఏనుగుల గుంపు పంటలపై దాడులు చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. పాతపేట గ్రామానికి చెందిన రైతులు శంకర, సురేష్ లకు చెందిన మామిడి, కొబ్బరి, పశుగ్రాసం పంటలు తొక్కి నాశనం చేశాయి. ఈ ఏనుగుల దాడి వల్ల తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఏనుగుల గుంపులో నుంచి ఒక ఏనుగు దారి తప్పి గడ్డం వారి పల్లి పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామం వద్ద మామిడి చెట్లు విరిచివేసి ధ్వంసం చేసి సరిహద్దులోని అడవిలో ఉన్న మూలమడుగు చెరువులో పెద్దగా అరుస్తూ ఘీంకారాలు చేస్తూ చెరువులో మునకలేస్తూ భయంకరంగా అరుపులు చేసింది. అటవీశాఖ అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు పట్టణంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో త్వరలోనే రిక్రూట్ కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎస్పీ మణికంఠ చందోలు శనివారం వ్యక్తి గతంగా సందర్శించి, శిక్షణా కేంద్రంలోని వివిధ సదుపాయాలను సమగ్రంగా పరిశీలిం చారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖకు కొత్త శక్తిని అందించబోయే రిక్రూట్ల శిక్షణ ప్రమాణాలు అత్యుత్తమంగా ఉండేలా అన్ని విభాగాలలో తనిఖీ చేసి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. మొదట ఎస్పీ బ్యారక్స్ విభాగాన్ని పరిశీలించారు. రిక్రూట్లు నివసించే వసతి గదులు పరిశుభ్రంగా, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని ఆదేశించారు. మంచాలు, మెత్తలు, దుప్పట్లు సంవృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. తరువాత బాత్రూమ్‌లు, టాయిలెట్లు పరిశీలించి, శుభ్రతపై ప్రత్యేక దష్టి పెట్టాలని, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు సక్రమంగా పనిచేయాలని ఆదేశించారు. డైనింగ్ హాల్ పరిశీలనలో ఎస్పి ఒకేసారి వందలాది మంది భోజనం చేయగల సదుపాయం ఉందో లేదో తనిఖీ చేశారు. రిక్రూట్ల ఆరోగ్యం దష్ట్యా శుభ్రమైన వాతావరణంలో ఆహారం అందించడంపై అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. తరువాత కిచెన్ బ్లాక్‌ను పూర్తిగా పరిశీలించారు. ఫ్రిజ్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయా? వంట పాత్రలు శుభ్రంగా ఉన్నాయా? అని తనిఖీ చేశారు. తాగునీటి సదుపాయం బాగా ఉండాలని, నీటిని శుద్ధి చేసి అందించాలని ఆదేశించారు. కిచెన్ వెనుకభాగం పరిశీలించి, చెత్త నిల్వ కాకుండా వ్యర్థాలను సరైన విధంగా పారబోసే విధానం అమలు చేయాలని సూచించారు. రిక్రూట్ల ఆరోగ్యం దష్ట్యా వైద్య బృందం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, ఫస్ట్ ఎయిడ్, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. శిక్షణా కేంద్రంలో సీసీ కెమెరా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎంటిఒ చంద్రశేఖర్, డిటిసి సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు ట్రైనింగ్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి మణికంఠ చందోలు



యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

రైతుల నిరీక్షణ

- అందని యూరియా
- రేపటి నుండి పంపిణీ చేస్తామన్న అధికారులు

ప్రజాశక్తి-సోమల: రైతులు తాము వ్యవసాయ పొలాల్లో ఇప్పటికే సిద్ధం చేసిన వరి పైరుకు యూరియా అవసరం ఎంతో ఉందని కానీ యూరియా తగినంత దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. రైతు సేవా కేంద్రాల వద్ద తాము యూరియా కోసం తాము వేయి కళ్లతో ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే యూరియా అందిస్తే తాము తీసుకువెళ్లి వరి పైరుకు పోషక పదార్థంగా వేస్తామని రైతులు పేర్కొంటున్నారు. యూరియా కొరత లేదని మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఒక్క రైతు సేవా కేంద్రంలో తప్ప మిగిలిన అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా నిల్వలు ఉన్నాయని సోమవారం నుండి ఒక్కో రైతుకు ఒక్కో పాసుబుక్‌కు ఒక్కటి చొప్పున యూరియా బస్తా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ అంటున్నారు. ఇప్పటికే వరి పైరులో కలుపు విపరీతంగా పెరిగిందని కలుపు తొలగించి యూరియా వేసి వరి పైరుకు పోషకాలను అందించేందుకు పది రోజులలోపు చేపట్టకపోతే పంట దిగుబడి తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటికే రైతులకు యూరియా టోకెన్ల ద్వారా పంపిణీ చేశామని కొరత లేకుండా అందరికీ అవసరమైనన్ని యూరియా బస్తాలను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. ఏది ఏమైనా రైతులు తమకు ఇలాంటి దుస్థితి గతంలో ఎప్పుడూ ఎదుర్కోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




చెరువు కాలువ నీటిలో గంబూసియా చేపలు విడుదల చేస్తున్న అధికారులు

చెరువులో గంబూసియా చేపలు విడుదల

ప్రజాశక్తి-పలమనేరు: జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, పలమనేరు సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో నీళ్ల కుంట, బొమ్మిదొడ్డి గ్రామంలో చెరువులలో గంబూసియా చేపలు శనివారం విడిచిపెట్టారు. ఈ గంబూసియా చేపలు దోమల లార్వాలను తిని దోమల వృద్ధిని అరికడుతుంది. తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని వైద్య ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. ఈ గంబూసియా చేపలను పలమనేరు టౌన్, రూరల్ మండలం, గంగవరం, బైరెడ్డిపల్లి మండలంలోని చెరువుల్లో జిల్లా మలేరియా అధికారి, పలమనేరు సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో గంబూసియా చేపలను చెరువుల్లో వదిలారు.

పిహెచ్‌సి సిబ్బంది పనితీరుపై డిఎంఅండ్‌హెచ్‌వో ఆరా

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ సుధారాణి తనిఖీ చేశారు. శనివారం ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించారు. ఓ పి వివరాలను ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య ను అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.



పిహెచ్‌సి రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌వో సుధారాణి

నేడు విద్యుత్ అంతరాయం: ఏఈ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: నేడు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ దేవి ప్రసన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం మండలంలోని ఎన్‌పీఎస్ కాలనీ ,శాంతినగర్ ,ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లోని విద్యుత్తు తీగల మరమ్మతులు కోసం విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్టు ఉదయం ఎనిమిది నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆమె తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: జెడ్పి సీఈవో

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జెడ్పి సీఈవో రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో మహేష్ బాబు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీ అభివృద్ధి పట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని తాగునీరు, మురికి కాలువలు పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని మురికి కాలవల్లోని వ్యర్థాలను తొలగించి మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. 15వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులను మంజూరు చేసిందని వాటికి కేటాయించిన పద్దులో ఖర్చులు చేసి తగిన నివేదికలను తయారు చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని .తాగునీరును ఎప్పటికప్పుడు పరీక్షించి సరఫరా చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. భాస్కర్‌రాజును కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు సత్కరించారు. శనివారం కళాశాలలో భాస్కర్ రాజును దుశ్శాలువలతోను, పూలదండలతోను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ రాజనీతి శాస్త్రంలో వినూత్న విద్యాబోధన, పరిశోధన, పరిపాలన చేసినందుకు భాస్కర్‌రాజుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కిందన్నారు.



దళితవాడలో జ్వరాలపై అప్రమత్తం

అధికారుల నిరంతర పర్యవేక్షణ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ దళితవాడలో జ్వరాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్న సమాచారం తెలుసుకున్న వైద్య, పంచాయతీ సిబ్బంది శనివారం గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి పరిసరాల పరిశుభ్రత చేయించి అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది కథనం మేరకు..మేరకు గ్రామంలో నాలుగు రోజులుగా పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం రావడంతో ఇంటింటి సర్వే చేసి జలుబు దగ్గు జ్వరం ఇతర వ్యాధి లక్షణాలను గుర్తించి నమోదు చేసుకొని అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి మందులు మాత్రలు పంపిణీ చేశామని తెలిపారు. తాగునీటిని పరీక్షించి చూడగా ఎలాంటి కలుషితం లేదని తేలిందని తెలిపారు. కాగా వైద్య సేవలను ప్రజలకు రెండు రోజులపాటు పూర్తి స్థాయిలో కొనసాగిస్తూ వారికి సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి విశ్వమాలిని మాట్లాడుతూ దళితవాడలో ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని గ్రామానికి వెళ్లి గ్రామం మొత్తం వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించామని, ఓవర్ హెడ్ ట్యాంక్ లోని నీటిని పూర్తిగా తొలగించి బ్లీచింగ్ ద్వారా కడిగించామని మరోసారి ట్యాంకును కడిగించి తర్వాత నీటిని నింపుతామని తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, సాయంత్రం వేళల్లో దోమలు కుట్టకుండా పుట్టకుండా ఇళ్లలో వేపాకు వేసుకోవడం దోమతెరలు , వాడడం చేయాలని సూచించినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అమరనాథ్, సూపర్‌వైజర్, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పారిశుధ్య పర్యవేక్షిస్తున్న వైద్య, ఆరోగ్య అధికారులు, సిబ్బంది

చాకిరీ బారెడు..జీతం బెత్తెడు

స్కీమ్ వర్కర్ల సమస్యలు పట్టించుకోరా?



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ రకాల స్కీమ్స్‌లో స్కీమ్ వర్కర్లు వేలాది సంఖ్యలో పని చేస్తున్నారు. పేరుకే స్కీమ్ వర్కర్లు అయినా చేసే పని రోజంతా ఉంటోంది. నెల చివరకు వచ్చేది అరకొర జీతమే.... చివరకు స్కీమ్ వర్కర్ల పరిస్థితి ఎలా తయారైందంటే చాకిరీ బారేడు.. జీతం బిత్తెడుగా ఉంటోంది.

అంగన్‌వాడీ, ఆశా, మిడేమిల్స్, యాని మేటర్స్ ఇలా జిల్లాలో వేలాది సంఖ్యలో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లు సుప్రీం కోర్టు తీర్పు మేరకు పనికి తగ్గ వేతనం చెల్లించాలంటూ సుదీర్ఘపోరాటం చేస్తున్నారు. వీరి పోరాటానికి సిఐటియు అండగా నిలుస్తోంది. స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ తీరును ఎండగడుతూ స్కీమ్ వర్కర్లను ఐక్యం చేసి రాజీలేని పోరాటాలు చేస్తోంది. ఒకే సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల జీతాల్లో తేడాలేమిటని ప్రశ్నిస్తోంది. సుదీర్ఘకాలంగా పని చేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, ఫీఎఫ్ అమలు, ఉద్యోగ విరమణ తరువాత ఫెన్షన్ మంజురు చేయాలని స్కీమ్ వర్కర్లు కోరుతున్నారు. సీఐటియు పోరాట ఫలితంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను, మెయిన్ అంగన్ వాడీ కార్యకర్తలుగా నియమిస్తూ జీవో జారీ చేసింది. డిఆర్‌డిఏలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాలు మంజురు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న యానిమేటర్లపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగాయి. వీటికి అండగా నిలుస్తూ ఎక్కడికక్కడ సీఐటియు చేసిన పోరాటంతో వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఆశా వర్కర్ల సమస్యలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధారాణి తో ఆశా వర్కర్స్ యూనియన్ నేతలు జాయింట్ సమావేశం నిర్వహించి ఆశాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఇలా స్కీమ్ వర్కర్లతో పాటు ఆటో, భవన నిర్మాణం, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులకు అండగా నిలుస్తోంది.

ఎన్నికల సందర్భంగా నేటి కూటమి నేతలు స్కీమ్ వర్కర్లకు అనేక హామీలు ఇచ్చారు. నేటి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేష్ తో పాటు నేడు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు అంగన్‌వాడీ, ఆశా, మిడ్డేమీల్స్, యాని మేటర్లకు అనేక హామీలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాదిన్నర కాలం కావాస్తున్నా స్కీమ్ వర్కర్ల జీతాల పెంపు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలుపై ఉలుకు పలుకు లేనట్లుగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ స్కీమ్ వర్కర్లు పోరాటా లకు మరో మారు సిద్ధం అవుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం వుంది.



పోరాటం చేస్తున్న స్కీమ్ వర్కర్లు (ఫైల్ ఫోటో)



నాయుని చంద్రశేఖర్‌మూర్తిని సన్మానిస్తున్న విజయవాణి విద్యా సంస్థల సిబ్బంది

నాలుగేళ్ల కష్టపడితే ఎనభై ఏళ్ల సంతోషం

- నాయుని చంద్రశేఖర్ మూర్తి

ప్రజాశక్తి- చౌడేపల్లి: కష్టపడి చదివితే తర్వాత 80 ఏళ్ల సంతోషంగా జీవించొచ్చని విజయవాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్ మూర్తి అన్నారు. చౌడేపల్లె విజయవాణి నగర్ లోని విజయవాణి విద్యాసంస్థల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,10 తరగతులు, ఇంటర్మీడియట్‌లలో నాలుగేళ్లు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే తరువాత జీవిత కాలం సంతోషకర జీవితం గడప వచ్చని, కుటుంబానికి, సమాజానికి ఉపయోగ పడే ఉత్తమ జీవితం గడప వచ్చని విజయవాణి విద్యా సంస్థల కరెస్పాండెంట్ నాయుని చంద్రశేఖర్ మూర్తి పేర్కొన్నారు. అకడమిక్ అడ్వైజర్ పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉండాలని జీవితమే ఒక పాఠం కావాలని కోరారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గురుప్రసాద్, ప్రిన్సిపల్స్ జ్యోతి రాణి, కరుణ, రాధిక , విజయవాణి స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

పంచాయతీల అభివృద్ధిపై అవగాహన

ప్రజాశక్తి- చౌడేపల్లి: గ్రామ పంచాయతీ అభివృద్ధి సూచికపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక పరిపాలనా భవనంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఎంపీపీ, జెడ్‌పిటిసి, సర్పంచులు , ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చే నిధులను ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు చేయాలి? ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి? అనే అంశాలపై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దామోదర్ రాజు, ఎంఈఓ కేశవరెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ అష్రఫ్ , ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి , మండల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పలమనేరు: పలమనేరు బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పలమనేరు శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీపురం సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడిచి భారతదేశ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. పాఠశాలలోని 26 మంది ఉపాధ్యాయులందరికి 26 బంగారు బహుమతులు, 26 స్టీల్ బాక్సులు బహుమతులుగా ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఐదవ తరగతి విద్యార్థులకు 150 నోటు పుస్తకాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నీటి శుద్ధి పరికరాలు వితరణ చేస్తున్న దాతలు

నీటి శుద్ధి పరికరాలు వితరణ

ప్రజాశక్తి-కుప్పం : లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అధ్యక్షత బిసియన్ ట్రస్ట్ సహకారంతో కంగుంది ఉన్నత పాఠశాలకు, దండికుప్పం సాంఘిక సంక్షేమ వసతి గృహానికి, రామకుప్పం సాంఘిక సంక్షేమ వసతి గృహానికి ఆర్‌ఓ వాటర్ ఫ్యూరిఫైయర్లు (నీటి శుద్ధి పరికరాలు) వితరణ చేశారు. విద్యా సంస్థల వైస్ చైర్మెన్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అవసరమున్న వస్తువులు దానం చేయడం తనకు ఒక బాధ్యత అన్నారు. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఆయన సూచించారు. లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ ప్యోరిఫైడ్ వాటర్ తాగడం వల్ల ఎముకల పటిష్టత కోల్పోతామని తద్వారా శారీరక, మానసిక బాధలు వస్తాయని తెలుపుతూ మంచి శుభ్రపరిచిన నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాసులు, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్, లయన్స్ క్లబ్ కోశాధికారి లెనిన్, సభ్యులు సెంథిల్ కుమార్, డాక్టరు వరదరాజులు , జయరాం నాయుడు , ఉపాధ్యాయులు మనోహర్, వెంకటరమణ, లావణ్య , భవాని , వాణి , రామకుప్పం, దండికుప్పం సాంఘిక సంక్షేమ వసతి గృహ వార్డెన్లు సుధాకర్ , దామోదర్ విద్యార్థులు పాల్గొన్నారు.

బృందావన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: బృందావన్ సీనియర్ సెకండరీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల అధ్యక్షులు విజయ భాస్కర్, ప్రిన్సిపాల్ శైలజా కుమారి, డైరెక్టర్ ప్రియాతేజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ పుష్ప గుచ్ఛాలు అందించారు. ముఖ్యంగా కళాశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగిని సుమతిని కళాశాల ప్రిన్సిపాల్ ఎంపిక చేసి అభినందించారు. వార్షిక క్రీడోత్సవం కళాశాల క్రీడా మైదానంలో పూజా కార్యక్రమంతో, కాగడాలతో ఆవిష్కరణతో వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలతో భరతనాట్యం , యోగాసనాలతో విద్యార్థులచే కవాతు నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవం, వార్షిక క్రీడోత్సవం ఘనంగా నిర్వహించారు.

పెద్దపంజాణి: ముత్తుకూరు ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యా కమిటీ, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కమలాకర్ నారాయణస్వామి, గురు ప్రసాద్ మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, విద్యా కమిటీ చైర్మన్ మునస్వామి, వైస్ చైర్మన్ పుష్పావతి, కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయపురంలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి -విజయపురం: 'నవోదయం 2.0'లో భాగంగా చిత్తూరు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆదేశాల మేరకు నగరి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విజయ పురం మండలంలో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయపురం ఎస్ఐ మహేష్ బాబు, సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, ఎక్సైజ్ ఎస్ఐ కె సత్యనారాయణ, ఎక్సైజ్ ఎస్ఐ శ్రీ వి సిద్ధయ్య సిబ్బంది పాల్గొన్నారు.

రికవరీలపై దృష్టి సారించండి..

లోన్ల రికవరీపై వీవోఏలకు అధికారుల ఆదేశం

ప్రజాశక్తి -సోమల: శ్రీనిధి ఉన్నతి, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాల రికవరీపై దృష్టి సారించాలని వీవోఏలను అధికారులు ఆదేశించారు. లోన్ల రికవరీపై పుంగనూరు నియోజకవర్గ స్థాయి వివోఏలతో అధికారులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు సీపీఏ ఫైనాన్స్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఆరు మండలాలకు చెందిన దాదాపు 70 లక్షల రూపాయలు మహిళలు తీసుకున్న రుణాలకు సంబంధించి ఓవర్ డ్యూ ఉన్నాయని వీటిని సంఘమిత్రలు, వివోఏలు రికవరీ పూర్తిగా చేయడం వల్ల ఆయా మండలాలకు తిరిగి వారు కోరినంత రుణాలను అందించేందుకు అవకాశం ఉందని దీనిపై దృష్టి సారించి రుణాలను 15 రోజుల లోపు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీనిధి ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలకు సంబంధించిన మహిళా సంఘాలలో పేరుకుపోయిన రుణాల రికవరీకి సంబంధించి సంఘమిత్రలకు, వివోఏలకు తెలిపి రుణాలు చెల్లించడం వల్ల మళ్లీ సంఘ సభ్యులకు వివిధ రుణాలు చెల్లించే అవకాశం ఉందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఎం శివ మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు నిత్యం రికవరీలపై ఆదేశాలు ఇస్తున్న వివోఏలు పట్టించుకోకపోవడం వల్లే బకాయిలు పేరుకు పోతున్నాయని ఇకపై అలా కాకుండా అధికారుల ఆదేశాలు పాటిస్తూ సంఘ సభ్యులకు వివరాలు తెలిపి రికవరీలు చేసేలా చూడాలన్నారు. సంఘ సభ్యులు ఎవరు రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లిస్తారో వారికే రుణాలు ఇచ్చి తిరిగి రికవరీ చేసే విధంగా చూడాలని మిగిలిన సభ్యులకూ అవగాహన కల్పించి రుణాలు పొందేలా చూడాలన్నారు. కాగా పలువురు వివోఏలు అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రుణాలు తీసుకొని గ్రామం వదిలి కొంతమంది వెళ్లిపోయారని ప్రైవేటు ఫైనాన్స్ దగ్గర రుణాలు తీసుకొని వాళ్లకు చెల్లించి సంఘాలకు చెల్లించలేక పోతున్నారని, కొన్ని ప్రాంతాల్లో అవినీతి చోటు చేసుకోవడం వల్ల తాము మాట పడాల్సి వస్తోందన్నారు. అయినా సంఘ సభ్యులతో మాట్లాడి రుణాలు చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల 40 మంది వివోఏలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - రొంపిచర్ల : రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు డాక్టరు దినేష్ కుమార్ నాయక్ అధ్యక్షతన ముందస్తు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కేజీబివి పాఠశాలలో శనివారం అన్ని తరగతి గదుల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ దోమల నివారణకు మన ఇంటి చుట్టూ పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవటం, కాలువలో సజావుగా నీళ్ల వెళ్లేలా చూసుకోవాలన్నారు. నీటి కుండలపై మూతలు పెట్టాలని సాయంత్రం వేళలో దోమతెరలు వాడాలని, వేపాకుతో పొగ వేసుకోవాలని సూచించారు. కిటికీలకు, తలుపులకు మెష్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. , దోమలవల్ల కలిగే వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు వంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ , సిహెచ్‌ఓ అమ్మణ్ణి, మండల ఆరోగ్య విద్యాధికారిణి రాజేశ్వరి, హెల్త్ సూపరువైజర్ పంకజం, ఎం ఎల్ హెచ్ పి గీత శ్రీ, మనోహర్, శివ సుజాత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జీవన్ పుట్టిన రోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న గురజాల జీవన్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్ సోదరుడు గురజాల జీవన్ పుట్టిన రోజువేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా టిడిపి కార్యాలయంలో కేట్‌కట్ చేసి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. గుడిపాల మండలంలో పలు ప్రాంతాల్లో జీవన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉర్దూ అధ్యాపకుడి రాష్ట్ర ఉత్తమ అవార్డు



అన్సర్ హుస్సేన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పివికేయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో పని చేస్తున్న ఉర్దూ అధ్యాపకులు అన్సర్ హుస్సేన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. స్థానిక పివికేయన్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల్లో ప్రిన్సిపల్ జీవనజ్యోతి, అధ్యాపకులు అన్సర్ హుసెన్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జీవనజ్యోతి మాట్లాడుతూ కళలకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం గర్వకారణమన్నారు. విద్యార్థులకు ఉత్తమ భోదన, వారి భవిషత్‌ను తీర్చిదిద్దడం అధ్యాపకుల కర్తవ్యం అన్నారు. అన్సర్‌ను ఇతర అధ్యాపకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, సమన్వయకర్త హరిప్రసాద్, అకడమిక్ సమన్వయకర్త భానుప్రకాష్‌లతో పాటు జయచంద్రుడు, గోపీనాయక్, చెన్నకేశవులు, మల్లి కార్జున, కుసుమకుమారి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కాంచన

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పలమనేరు కు చెందిన కాంచన కు గురుపూజోత్సవం సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ,ఇతర జిల్లా అధికారుల సమక్షంలో ప్రశంసా పత్రం అందించారు. గొబ్బిళ్ళ కోటూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న బి కాంచన ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. పురస్కార గ్రహీత కు పలమనేరు మండల విద్యాశాఖ అధికారులు పి లీలారాణి , సి బాల సుందరం , సహచర ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

గంగ జాతర ప్రశాంతంగా నిర్వహించాలి: డిఎస్‌పి

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : నగరి పట్టణం తో పాటు నగరి మున్సిపల్, మండల గ్రామాలు 15 ప్రదేశాలలో నిర్వహించనున్న గంగజాతరను ప్రశాంతంగా నిర్వహించాలని నగరి సబ్ డివిజన్ డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో 15 గ్రామాల జాతర నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. ఎవరైనా వివాదాలకు దిగితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ విక్రమ్, సిబ్బంది, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌ల మరమ్మతులకు భూమి పూజ

ప్రజాశక్తి -శాంతిపురం: కుప్పం నియోజకవర్గంలో గల పాలారు నదిపైన దాదాపు 65 కోట్ల రూపాయల ఖర్చుతో 21 చెక్ డ్యామ్ ల మరమ్మతులు చేయనున్నట్టు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. చెక్ డ్యామ్ మరమ్మతులు నిమిత్తం శనివారం శాంతిపురం మండలం వద్ద భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలో అన్ని చెరువులను నింపే చర్యలో భాగంగానే చెక్ డ్యాములను మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు నెంబర్ వైద్యం శాంతారం, మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, మాజీ వైసీపీ ఉదయ్ కుమార్, గోపాల్, విజయరామిరెడ్డి, నాగరాజు, చంద్ర, పలువురు డైరెక్టర్లు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి-కుప్పం: కుప్పంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యలను శనివారం ఘనంగా నిమజ్జనం చేశారు. కుప్పం పట్టణం రైల్వే స్టేషన్ వద్ద ఆర్ సి సి వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ ఘనపయ్యను కుప్పం పట్టణంలో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి: ఎంపీడీవో



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -సోమల: నేటి సమాజంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళలు, గృహిణులు, కూలీలు , విద్యార్థులకు చట్టాలపై ముఖ్యంగా మహిళా చట్టాలపై అవగాహన అవసరమని ఇందుకు నిర్వహించే వర్క్ షాపులకు హాజరై వాటి గురించి తెలుసుకొని తమ భద్రతపై దృష్టి సాధించాలని ఎంపిడిఓ నారాయణ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో నిర్వహించిన స్పెషల్ అవేర్‌నెస్ ప్రోగ్రాంకు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపరువైజరు హరిత మాట్లాడుతూ ఉద్యోగం చేసే ప్రాంతంలో మహిళల భద్రత, ఆరోగ్యం, పోషణ చట్టం, ఇతర మహిళ చట్టాల గురించి సంకల్పలో వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ రెండవ తేదీ నుండి 12వ తేదీ వరకు మండలంలోని పలు పంచాయతీలలోని మహిళలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు చట్టాలు గురించి తెలుసుకోవాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర శాఖల క్షేత్రస్థాయి అధికారులు, మహిళలకు ప్రభుత్వం చట్టం కల్పించిన ప్రత్యేక రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శిలు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి విజయవంతం: ఎంపీడీవో

ప్రజాశక్తి -సోమల: అన్ని శాఖల సమన్వయంతోనే అభివృద్ధి ప్రణాళికలు విజయవంతం అవుతాయని ఎంపీడీవో నారాయ ణ పేర్కొన్నారు. మండల కార్యాలయం సమీపం లోని సమావేశమందిరంలో పంచాయతీ అభివృద్ధి సూచిక పిఏఐకి సంబంధించి పరివర్తన వ్యాప్తి ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ, వెలుగు, వైద్యం, ఉపాధి, విద్య, పశు వైద్యం, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ , ఇరిగేషన్, అటవీ, ఇతర అన్ని శాఖల సమన్వయం పూర్తి వివరాల నమోదు, తదితర కార్యక్రమాలపై పంచాయతీ అభివృద్ధి సూచిక పిఏఐ1.0, 2.0 విజయవంతం కావడానికి అవకాశం ఉందని, దీన్ని ప్రతి ఒక్క శాఖ ఛాలెంజ్‌గా తీసుకుని పూర్తి వివరాలు సకాలంలో నమోదు చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్‌పిటిసిలు, ఇతర శాఖల అధికారులు హాజరు కావాలని కోరినా నామమాత్రంగా హాజరయ్యారు. ఈ వర్క్ షాప్‌లో ఎంపీపీ ఈశ్వరయ్య, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే లక్ష్యం

- పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణమ నాయుడు



ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పెనుమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణమ నాయుడు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కృష్ణమనాయుడు ఇటీవల బాధ్యతలు స్వీకరించి విషయం తెలిసిందే. ఈ ప్రమాణ స్వీకారానికి భారీగా వచ్చిన రైతులకు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముఖ ద్వారం ఎదురుగా ప్రధాన రహదారిపైన గత కొన్ని రోజులుగా గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడటం, పలువురు పడిపోవడం గమనించిన జీడీ నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కోలారు వెంకట ప్రకాష్ మిత్ర బృందంతో కలిసి శనివారం రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఇది గమనించిన వాహనదారులు పలువురు ప్రకాష్ ని వారి స్నేహితులని అభినందించారు. ఈ కార్యక్రమంలో యనమల దిలీప్, యనమల నవీన్, సురేష్, తిరుమల పాల్గొన్నారు.



విద్యార్థినులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలం తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శనివారం అవగాహన కల్పించారు. డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో కమ్మనపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓ కాంతమ్మ, పీహెచ్‌ఎన్ శమంతక, ప్రిన్సిపల్ ఎన్. సుమిత్ర, ఎంఎల్‌హెచ్ పీ సాయి దివ్య, ఏఎన్ఎంలు నాగేశ్వరి, రాధకుమారి పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌ను కలిసిన టీడీపీ నేతలు

ప్రజాశక్తి- కుప్పం: వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ను టిడిపి కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు, కౌన్సిలర్ జాకీర్ అహ్మద్, మాజీ ఎంపిటిసి ఉమాపతిలు నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సహకారంతో వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అల్లా ఆస్తులు కాపాడే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తానని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

కుప్పంలో 30 పోలీస్ యాక్టు: డిఎస్‌పి

ప్రజాశక్తి - కుప్పం: కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో ఈ నెల 30వ తేదీ వరకు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని కుప్పం డిఎస్‌పి పార్థసారథి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 30 పోలీస్ యాక్టు అమలు అవుతుందని పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు వంటివి నిర్వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కంరూ సహకరించాలని డిఎస్పి విజ్ఞప్తి చేశారు.

గౌరవ వేతనం మంజూరు చేయండి: వైస్ ఎంపిపి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఎంపీటీసీలకు గౌరవ వేతనం మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ సిరీస్ రెడ్డి కోరారు. శనివారం జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలుగా ఎన్నికై దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తయిందని 11 నెలలకే గౌరవ వేతనాలు మంజూరు చేశారన్నారు. గడిచిన నెలల గౌరవ వేతనం మంజూరు చేయకపోవడం వల్ల ఎంపీటీసీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికి రావలసిన గౌరవ వేతనాలను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, మాజీ కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్ ,ఎంపీటీసీ హేమచంద్ర పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలంలోని ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి శనివారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అన్ని రకాల ఆన్లైన్‌ఆప్స్ లో వంద శాతం అప్డేట్ చేయాలని , క్షేత్రస్థాయి సిబ్బందితో రోజువారి మానిటర్ చేసి ఎప్పటికప్పుడు చేసి ఆరోగ్య సేవలను ప్రజలకు అందించాలని తెలిపారు. దేవళం పేట సబ్ సెంటంలో కొత్త పిహెచ్సి ప్రపోజల్‌ను విజిట్ చేసి గ్రామస్తులతో మాట్లాడి వారి సలహాలను తీసుకొని ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ బాలాజీ చరణ్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల గుర్తింపు మరవలేనిది: యుటిఎఫ్

ప్రజాశక్తి- బంగారుపాలెం: విద్యార్థుల గుర్తింపును మరువలేమని మండల యూటీఎఫ్ కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుండ్ల కట్టమంచి ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కమలాపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎదుగుదలకు గురువులు మార్గదర్శకమని గురువు లేనిది ఏ వృత్తిలోనూ రాణించడం కష్టమని అన్నారు . అనంతరం పలువు రు ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులు దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేరి నాథ్ ఉపాధ్యాయులు శంకర్ అంగన్వాడీ కార్యకర్త పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : మండలంలోని గుండ్రాజుకుప్పం గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. తిరుపతి మాధురి రెమిడి హాస్పిటల్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారు ఈ శిబిరంలో పాల్గొని 175మంది రోగులకు రక్త పరీక్షలు షుగర్ పరీక్షలు, స్త్రీలకు బ్రెస్ట్ ఓంకలజీ పరీక్షలు, ఎముకలా పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారు కంటి పరీక్షలు చేసి 37 మందికి శుక్లాలు ఉన్నందున శస్త్రచికిత్సకు ఎంపికచేశారు. అన్నగౌరీ ఆస్పత్రివారు స్త్రీలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. మాధురి రెమిడి హాస్పిటల్ వైద్యులు మాధురి గాంధీ మేనేజింగ్ డైరెక్టర్ సింధూజ, మంజునాథ్, కళావతి, వెంకటేష్, అంబికా నిర్వాహకులు కోనేటి రవిరాజు, బాలసుబ్రహ్మణ్యంరాజు, రామ్మోహన్ వర్మ, సర్పంచ్ బాలప్రసాద్ రెడ్డి, చిన్నబ్బరాజు, జయపాల్ ప్రధానోపాధ్యాయిని పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

- శంకర్ నేత్రాలయ సిబ్బంది మురళీకృష్ణ

ప్రజాశక్తి -బంగారుపాలెం: శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ ఆధ్వర్యంలో నెలలో రెండవ సోమవారం 8వ తేదీ కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు కంటి సమస్యలు ఉన్నవారు తమ ఆధార్ కార్డుతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వచ్చి వైద్య సేవలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసుకుని కంటి ఆపరేషన్లు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్టు శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వికోట వాసి మృతి

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం పట్టణం సుమో స్టాండ్ వెనుక వైపు అనుమానాస్పద స్థితిలో వికోట మండలం ముద్దిమడుగుకు చెందిన నందగోపాల్ మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం నందగోపాల్ కుప్పం పట్టణం బీసీ కాలనీలో ఉన్న మామ రాజప్ప ఇంటికి వచ్చాడు. సాయంత్రం కుప్పంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెళ్లి వైద్యం చేయించుకున్నాడు. అయితే రాత్రి నుండి నందగోపాల్ కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏమి జరిగిందో తెలియదు గానీ నందగోపాల్ సుమో స్టాండ్ వెనుక వపు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండగా కొద్ది దూరంలోనే ఆయన బైక్ సైతం పార్క్ చేసి ఉంది. నందగోపాల్ ముఖంపై రక్త గాయాలు ఉండడంతో ఆయన్ను ఎవరైనా కొట్టి హతమార్చారా అన్నది పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కుప్పం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మండలంలో యూరియా కొరత లేదు: ఎంపిడివో

ప్రజాశక్తి -శాంతిపురం : శాంతిపురం మండలంలో ప్రైవేట్ డీలర్స్ వద్ద 52 టన్నులు, మండలం లోని అబకాలదొడ్డి, బండపల్లి, కోలమడుగు, రాళ్ళబుదుగూరులలో 40 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి యువ కిషోర్ కోపరేటర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రైవేటు దుకాణదారులు ధరకే అమ్మాలని సూచించారు. యూరియా ధర 45 కేజీల బస్తా. రూ.266.5 మాత్రమే అమ్మాలని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినా యూరియాతో వేరొక ఎరువులు లింక్ చేసి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

సుబ్రహ్మణ్యం ఆచారికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని తుర్లపల్లి పంచాయతీ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం ఆచారి ఉద్యోన్నతి పై పలమనేరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ అయ్యారు. మండలంలో పలు గ్రామ పంచాయతీలో రెవెన్యూ అధికారిగా విధులు నిర్వర్తించాలని మండల ప్రజలు సహచర రెవెన్యూ అధికారులు సహకారం మరువలేనిదని ఆయన అన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పొందినందుకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు హనుమంతు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పోస్టు బ్యాంకింగ్ సేవలపై శిక్షణ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మున్సిపాల్టీ కౌన్సిల్ హాలులో పలమనేరు, కుప్పం, పుంగనూరుకు సంబంధించిన డిజీ లక్ష్మీలకు ఇండియా పోస్టు బ్యాంకింగ్ సేవలపై శనివారం శిక్షణ ఇచ్చారు. సియస్‌సి వారి ద్వారా లాగిన్, వ్యాలెట్ మనీ ఆడింగ్, వ్యాలెట్ పీన్ సెట్టింగ్, ఈ శ్రామ్ రిజిస్ట్రేషన్స్, ఆన్ లైను పేమెంట్స్ , ప్రసార భారతి వారి వేవ్ ఆప్ కు సంబంధించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సియస్‌సి జిల్లా స్థాయి అధికారి సతీష్ కుమార్, హెడ్ పోస్టాఫీసు మేనేజరు, నాగార్జున , చిత్తూరు, టిఇ రవి, మెప్మా, చిత్తూరు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

చలపరకోన చరిత్రపై పరిశోధన

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : మండలంలోని ముడిపల్లి గ్రామ సమీపం లోని చలపరకోన, నాగతీర్థం కొండపై తిరుపతి ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల హిస్టరీ విభాగం విద్యార్థులు పరిశోధన చేశారు. శనివారం ఎడ్యుకేషనల్ ఫీల్డ్ టూర్‌లో భాగంగా చారిత్రక ప్రదేశాలను వారు సందర్శించారు. ఈ టూర్ హిస్టరీ లెక్చరర్ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు మొదటగా ప్రాచీన దేవాలయాలు, కొండలపై ఉన్న శిల్పాలు, రాతిబండలపై ఉన్న శాసనాలు పరిశీలించి వాటి ప్రాముఖ్యత, చారిత్రక విశేషాలపై అధ్యయనం చేశారు. లెక్చరర్ వినోద్ మాట్లాడుతూ ఫీల్డ్ టూర్లతో పుస్తకాల్లో చదివిన చరిత్రను ప్రత్యక్షంగా చూసే అవకాశం విద్యార్థులకు వస్తుందని, చారిత్రక అవగాహన పెరుగుతుందని, ఈ అనుభవాలు భవిష్యత్తులో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

టిడిపి కార్యకర్త మృతి

ఆర్థిక సాయం

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని బగళనత్తం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తిమ్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం సమాచారం తెలుసుకున్న టిడిపి నేతలు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ తరపున పదివేల రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మునిరెడ్డి ,గంట్ల రెడ్డి, పెరుమాళ్, శ్రీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి: ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి- రామకుప్పం: హంద్రీ-నీవా కృష్ణమ్మ జలాలపై ప్రతిపక్ష పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు మనుకోవాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, నియోజకవర్గ కో ఇన్‌ఛార్జ్ వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం హంద్రీ-నీవా కాలువలు ఎమ్మార్పీఎస్ నేతలు ,గ్రామస్తులు పరిశీలించారు. గత 30 సంవత్సరాలుగా ఉన్న రైతుల కలను చంద్రబాబు సాకారం చేశారన్నారు. కుప్పానికి నీరు అందించిన కూటమి ప్రభుత్వంపై నీరు ఆగిపోయిందని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తగదన్నారు. కుప్పానికి అందరిని జలాలు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, గోవిందప్ప,విజయ్ కుమార్ ,రాజేష్, వెంకటేష్, శంకర్, మురుగేష్, గణేష్, హరికృష్ణ, మంజునాథ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి- రామకుప్పం: ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు గురు పూజోత్సవం సందర్భంగా అవార్డులు ప్రదానం చేశారు. కుప్పంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పాల్‌దేవ్ , లక్ష్మి, అన్బలగన్, రామలింగ నాయక్, ఆనంద్ బాబుకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సీఐ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు రూరల్ (పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి) సీఐ బి పరశురాముడు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేస్తున్న మురళీ మోహన్ పలమనేరు అర్బన్ కు బదిలీపై వచ్చారు. బైరెడ్డిపల్లి మండల ఎస్ఐగా పని చేసిన ఈయన ఉద్యోగోన్నతిపై పలమనేరు రూరల్ సీఐగా బదలీపై వచ్చారు. దీంతో విధుల్లో చేరిన అనంతరం ఎమ్మెల్యేను స్థానిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ చైర్మన్ ఆలకుప్పం రాజన్న, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, నాయకులు రఘు చంద్ర గుప్తా, గిరిధర్ గోపాల్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR,
I.A No. 100/2025 and 101/2025
O.S.NO. 22 OF 2023

Between:
S. Afsana ....Petitioner/Defendant
And:
M.D. Shahul Hameed.
..Respondent/Plaintiff

NOTICE TO RESPONDENT

To
M.D. SHAHUL HAMEED,
S/o Shaik Abdul Jaffar, Muslim, residing at Kannaiah Naidu Colony, near Govt. water tank, Ganganapalli, Chittoor Town and Mandal
Chittoor Dist.

Sir,
Please take notice that the above petition filed by the petitioner/defendant against the respondent/plaintiff and the same is posted to **26.09.2025** for your appearance. If you do not appear on **26.09.2025 at 10.30 AM** before this Hon'ble court either in person or through an Advocate the matter will be decided exparte.

Sd/- **S. AFSANA**
Part-in-person, Petitioner/Plaintiff
Place:Chittoor, Date: 05-09-2025